జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 23.ఫిబ్రవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

### మల్లికార్జున స్వామి దేవస్థానం లో గజస్తంభ ఆవిష్కరణ,

# కళ్యాణ మహోత్సవం





# దామరగిద్దలో ...

# మట్టి మాఫియా దందా

- ప్రభుత్వ భూములపై యథేచ్ఛగా తవ్వకాలు
- రాత్రి వేళలో జోరుగా అక్రమ రవాణా
- అక్రమ మట్టి తరలిస్తే చర్యలు తప్పవు
- చేవెళ్ల తాహసిల్దార్ కృష్ణయ్య




చేవెళ్ల ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి): చేవెళ్ల మున్సిపాలిటీ, మండల పరిధిలో ప్రభుత్వ భూముల నుంచి అనుమతి లేకుండా మట్టిని యాత్తే చ్ఛగా తరలిస్తున్నారు. సంబంధిత అధికారులు నామమాత్రం గా తనిఖీలు చెప్పడంతో వ్యాపారులు ఇష్టరాజ్యంగా తవ్వకాలు జరుపుతూ అక్రమ దందా కొనసాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దామ రగిద్ద రెవిన్యూ పరిధిలోని 153సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో అనుమతి లేకుండా జేసీబి సహాయంతో తీసిన మట్టిని ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. దామరగిద్ద రెవిన్యూ లో తవ్వకాలు చేసి బస్తేపూర్ శివారులో కొత్తగా ఏర్పాటు చేసిన ఫామ్ ల్యాండ్ వెంచర్ కు మట్టిని తరలిస్తున్నారు.ఈ తతంగం అంతా రాత్రి పూట, అధికారులు అందుబ ాటులోలేని శని, ఆదివారాలలో జోరుగా సాగుతుందని విమర్శలు వస్తున్నాయి.ఇష్ట రాజ్యాంగ వ

## 'క్షమత భవన్ ను ప్రారంభించిన కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్



1 ఫిబ్రవరి,2026హైదరాబాద్‌లోని ఐసీఏఆర్-నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చ రల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (ఎన్ఏఏఆర్ఎం) లో క్షమత భవన్ ను కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు (2026 ఫిబ్రవరి 21) ప్రారంభించారు. ఐసీఏఆర్ - నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ స్వర్ణోత్సవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన తరుణంలో ఈ భవనం ప్రారంభం మరింత ప్రత్యేకతను సంతరించుకుంది.

## "డిజైన్, ఆవిష్కరణ, బాధ్యతలు మూలస్తంభాలని స్పష్టం చేసిన ఎఫ్‌డీడీఐ హైదరాబాద్ సదస్సు"




హైదరాబాద్, ఫిబ్రవరి 21, 2026:హైదరాబాద్‌లోని ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ (ఎఫ్‌డీడీఐ) తన ప్రాంగణంలోని ఆడిటోరియంలో వైభవంగా నిర్వహించిన 5వ స్నాతకోత్సవ వేడుక విద్య గొప్పతనాన్ని ఘనంగా చాటింది. ఈ వేడుక 2025 గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ విద్యా ప్రయాణంలో కీలక మైలురాయిగా నిలిచింది. ఈ బ్యాచ్ విద్యార్థుల విజయాలను గుర్తించిన ఈ వేడుక... డిజైన్, ఫ్యాషన్, ఫుట్‌వేర్, రిటైల్, అనుబంధ రంగాల్లో వృత్తిపరమైన కెరీర్‌ల కోసం వారిని సిద్ధం చేసింది.ఈ వేడుకకు భారత ప్రభుత్వ బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తన స్నాతకోత్సవ ప్రసంగంలో

## పశాంతంగా టీజీ సెట్ ప్రవేశ పరీక్షలు: మండల విద్యాధికారి ఎం. గోపాల్



## "అందరం క్రీడాకారులమే"

బోయిన్ పల్లి, ఫిబ్రవరి 22.(ప్రజా జ్యోతి):"అందరం క్రీడాకారులమే" అనే సందేశంతో

వివరాలు7లో..



# కాలనీ సమస్యల పరిష్కారంలో ముందుంటా

## - గోపాల్ ముదిరాజ్ కాలనీ అధ్యక్షులు



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి**ఎల్బీనగర్ పరిధిలోని కర్మన్ ఘాట్ డివిజన్ లోని మాధవ్‌నగర్ కాలనీలో నెలకొన్న కరెంట్ సమస్య పరిష్కారంలో భాగంగా విద్యుత్ తీగలకు ఆనుకుని ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. ఎలక్ట్రికల్ డీఈ రాజేందర్, బైరమలగూడ ఎలక్ట్రికల్ ఏఈ పర్వతాలు ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ సిబ్బంది సహకారంతో చెట్ల కొమ్మల తొలగింపు కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కారణంగా తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో పాటు ప్రమాదం సంభవించే అవకాశం ఉండటంతో ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. చెట్ల కొమ్మలను పూర్తిగా తొలగించడం ద్వారా కాలనీలో విద్యుత్ సరఫరా సమస్యకు ఉపశమనం కలిగిందని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా మాధవ్‌నగర్ కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ, ఎన్నో రోజులుగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించేందుకు సహకరించిన ఎలక్ట్రికల్ శాఖ అధికారులు మరియు జీహెచ్ఎంసీ సిబ్బందికి కాలనీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాలనీ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని స్పందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు రమ, విజయ్, సేనా రెడ్డి, ఉయ్యాల యాదయ్య గౌడ్, డాక్టర్ ప్రణీత్, కృష్ణసాగర్, సత్తయ్య, సాగర్ పాల్గొన్నారు. అలాగే జీహెచ్ఎంసీ ట్రీ కటింగ్ సూపర్వైజర్ ఆనంద్, ఎలక్ట్రికల్ లైన్‌మ్యాన్ ప్రవీణ్, మహేందర్, నరసింహ, బలరాం తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్‌లోని ఐసీఏఆర్-నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (ఎన్ఏఏఆర్ఎం) లో నూతనంగా నిర్మించిన 'క్షమత భవన్ ను ప్రారంభించిన కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్



**21 ఫిబ్రవరి,2026**హైదరాబాద్‌లోని ఐసీఏఆర్–నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (ఎన్ఏఏఆర్ఎం) లో క్షమత భవన్ ను కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు (2026 ఫిబ్రవరి 21) ప్రారంభించారు. ఐసీఏఆర్ – నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ స్వర్ణోత్సవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన తరుణంలో ఈ భవనం ప్రారంభం మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. క్షమత భవన్ ఐసీఏఆర్– ఎన్ఏఏఆర్ఎం మౌలిక సదుపాయాలకు ఒక ముఖ్యమైన జోడింపు. ఈ భవనం కేవలం ఒక కట్టడమే కాకుండా, వ్యవసాయ రంగంలోని వివిధ భాగస్వాముల, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే కేంద్రంగా పనిచేస్తుంది. హైదరాబాద్‌లోని ఐసీఏఆర్ సంస్థల పురోగతి, భవిష్యత్తు ప్రణాళికలను కేంద్ర మంత్రి ఈ సందర్భంగా సమీక్షించారు. అన్ని ఐసీఏఆర్ సంస్థల కృషిని అభినందిస్తూ, ముఖ్యంగా నూనెగింజలు, చిరుధాన్యాల ఉత్పత్తిలో స్వయంసమృద్ధి సాధించేలా, రైతుల ఆదాయాన్ని పెంచేలా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు, డీఏఆర్ఈ కార్యదర్శి, ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మాంగి లాల్ జాట్ శాస్త్రవేత్తలతో ముఖాముఖి చర్చలు జరిపారు. వ్యవసాయ శాస్త్రీయ పరిశోధనల్లో ఆలోచనలు, వనరులను వినియోగించేటప్పుడు సాంప్రదాయ పద్ధతులకు భిన్నంగా, వినూత్నంగా ఆలోచించాలని ఆయన సూచించారు. ఈ ముఖాముఖి కార్యక్రమంలో ఐసీఏఆర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (మత్స్య, వ్యవసాయ విద్య) డాక్టర్ జయకృష్ణ జెనా కూడా పాల్గొన్నారు. ఐకార్ – నార్మ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర మంత్రికి నార్మ్ చేపడుతున్న వివిధ సామర్థ్య పెంపుదల కార్యక్రమాలు, సంస్థ సాధించిన విజయాల గురించి వివరించారు.




# "డిజైన్, ఆవిష్కరణ, బాధ్యతలు మూలస్తంభాలని స్పష్టం చేసిన ఎఫ్‌డీడీఐ హైదరాబాద్ సదస్సు"



**హైదరాబాద్, ఫిబ్రవరి 21, 2026:**హైదరాబాద్‌లోని ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్ (ఎఫ్‌డీడీఐ) తన ప్రాంగణంలోని ఆడిటోరియంలో వైభవంగా నిర్వహించిన 5వ స్నాతకోత్సవ వేడుక విద్య గొప్పతనాన్ని ఘనంగా చాటింది. ఈ వేడుక 2025 గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ విద్యా ప్రయాణంలో కీలక మైలురాయిగా నిలిచింది. ఈ బ్యాచ్ విద్యార్థుల విజయాలను గుర్తించిన ఈ వేడుక... డిజైన్, ఫ్యాషన్, ఫుట్‌వేర్, రిటైల్, అనుబంధ రంగాల్లో వృత్తిపరమైన కెరీర్‌ల కోసం వారిని సిద్ధం చేసింది. ఈ వేడుకకు భారత ప్రభుత్వ బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తన స్నాతకోత్సవ ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ... తయారీ, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో ప్రపంచంలో పెరుగుతున్న భారత్ ఆధిపత్యాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. భారత ఆర్థిక వ్యవస్థకు ప్రధాన చోదక శక్తిగా ఉన్న పాదరక్షలు, తోలు రంగం లక్షలాది మందికి ఉపాధిని కల్పిస్తోందని... ఎగుమతులు, ఎమ్ఎస్ఎమ్ఈల వృద్ధికీ గణనీయంగా దోహదపడుతోందని ఆయన స్పష్టం చేశారు. దేశంలో ప్రపంచస్థాయి సామర్థ్యాలను బలోపేతం చేయడం కోసం సాంకేతికత, సుస్థిరత, డిజైన్ ఆవిష్కరణలను ఉపయోగించుకోవాలని ఆయన గ్రాడ్యుయేట్లను ప్రోత్సహించారు .ఎఫ్‌డీడీఐ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వివేక్ శర్మ (ఐఆర్ఎస్) ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన కోర్సు పూర్తి చేసుకున్న గ్రాడ్యుయేట్లను అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా సమర్థులైన నిపుణులను అభివృద్ధి చేయడం పట్ల సంస్థ నిబద్ధతను శ్రీ వివేక్ శర్మ స్పష్టం చేశారు. అర్థవంతమైన సామాజిక ప్రభావాన్ని సృష్టించడానికి ఆవిష్కరణలు, సుస్థిరత, నైతిక పద్ధతులు, వినూత్న పరిష్కారాలను ఆవిష్కరించే ఆలోచనలను స్వీకరించాలని ఆయన విద్యార్థులను కోరారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ తేజ్ లోహిత్ రెడ్డి (ఐఏఎస్) స్వాగత ప్రసంగంతో ఈ వేడుక ప్రారంభమైంది. 2018లో హైదరాబాద్ క్యాంపస్ ఏర్పాటు నుంచి ఈ సంస్థ సాధించిన వేగవంతమైన వృద్ధిని ఆయన వివరించారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఆధునిక ప్రయోగశాలలు, మెరుగైన పరిశ్రమ సహకారాలు వంటి కీలక విజయాలను ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. 2025 బ్యాచ్‌లో ఫ్యాషన్ డిజైన్, ఫుట్‌వేర్ డిజైన్, లెదర్ గూడ్స్–యాక్సెసరీస్ డిజైన్, మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌లకు చెందిన 72 మంది గ్రాడ్యుయేషన్ విద్యార్థులు ఉన్నారు. ఈ వేడుకలో భాగంగా విద్యార్థుల విద్యా నైపుణ్యాన్ని గుర్తిస్తూ, ఆయా ప్రోగ్రామ్‌లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కు బంగారు, వెండి పతకాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా స్నాతకోత్సవ ప్రతిజ్ఞనూ నిర్వహించారు. ప్రముఖులు, అధ్యాపకులు, పరిశ్రమ భాగస్వాములు, గర్వంతో ఉప్పొంగుతున్న తల్లిదండ్రుల సమక్షంలో గ్రాడ్యుయేట్లకు అధికారికంగా డిగ్రీలను ప్రదానం చేశారు. నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కర ణలు, పరిశోధన, పరిశ్రమ ఏకీకరణ ద్వారా భారత పాదరక్షలు, తోలు, ఫ్యాషన్, రిటైల్ వ్యవస్థలను బలోపేతం చేయడంలో ఎఫ్‌డీడీఐ కీలక పాత్ర పోషిస్తూనే ఉందని వక్తలు పేర్కొన్నారు. డిజైన్, తయారీలో సుస్థిర పద్ధతులను, ఔత్సాహిక పరిశ్రమలను, ప్రపంచస్థాయి ప్రమాణాలను ప్రోత్సహించడానికి ఈ సంస్థ కట్టుబడి ఉంది.

## మల్లికార్జున స్వామి దేవస్థానం లో గజస్తంభ ఆవిష్కరణ, కళ్యాణ మహోత్సవం ఘనంగా



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 22.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 2వ వార్డు రసూల్ పురా, ఇందిరమ్మ నగర్‌లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఆదివారం గజస్తంభ ఆవిష్కరణ మరియు కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మదా మల్లికార్జున్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. గజస్తంభ ఆవిష్కరణ అనంతరం కళ్యాణ మహోత్సవంలో పాల్గొని భక్తులతో కలిసి హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు బీజేపీ అధ్యక్షులు శ్రవణ్ , మహంకాళి జిల్లా ఉపాధ్యక్షులు బి.ఎన్. శ్రీనివాస్, ఇతర నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల నినాదాలతో మార్మోగింది.

## పంచముఖ హనుమాన్ దేవాలయానికి రూ 1,50,000 రూపాయల విరాళం

### జక్కిడి రఘువీర్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు



**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీ రామా హిల్స్ కాలనీ యందు నిర్మిస్తున్న పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ద్వార ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు మరియు పూజా కార్యక్రమాలలో కుటుంబ సమేతంగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ వాసులకు ఇచ్చిన మాట ఆలయ నిర్మాణానికి జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున రూ 1,50,000 (అక్షరాల లక్షా యాభై వేల రూపాయలు) విరాళం అందించడం జరిగింది. అలాగే అక్కడికి విచ్చేసిన భక్తులకు మరియు కాలనీ వాసులకు మా ట్రస్ట్ తరపున భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. అంగరంగ వైభవంగా ఈ వేడుకను నిర్వహించిన ఆలయ కమిటీ మరియు కాలనీ సంక్షేమ సంఘం వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ, ఆ ఆంజనేయుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు, కాలనీ సంక్షేమ సంఘం వారు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షాషా (శాందర్ షవర్మా) రెస్టారెంట్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి)** 125 – గాజుల రామారం డివిజన్ ద్వారకా నగర్ కమాన్ వద్ద నిర్వాహకులు బాబు ప్రకాష్, సుమంత్, హరిబాబు ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినా ఇండియాస్ లార్జెస్ట్ షెవర్మా షాషా (శాంధార్ షవర్మా) రెస్టారెంట్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఇండియాస్ లార్జెస్ట్ షెవర్మా రెస్టారెంట్ షాషా ( శాందార్ షవర్మా) రెస్టారెంట్ మంచి రుచులను వినియోగదారులకు అందిస్తూ అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, ఇమ్రాన్ బేగ్,తెలంగాణ సాయి, సుంకరి చందు, బోయిని మహేష్, రాములు గౌడ్, సమ్మయ్య యాదవ్, నవీన్, ప్రసాద్, శివా నాయక్, జునైద్, గౌస్, సయ్యద్ రంజాన్, శ్రావణ్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## థెమాటిక్ కార్నివాల్ లో విద్యార్థుల ప్రదర్శనలు



**హైదరాబాద్** విద్యార్థుల కార్నివాల్ అట్టహసంగా ఆకట్టుకునే రీతిలో సాగింది. రామంతాపూర్ శారదానగర్ సువిద్య పాఠశాలలో జరిగిన ఈ కార్నివాల్ లో సమాజంలోని వివిధ అంశాలపై అధ్బుతమైన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా గిరిజన వీర వనితలైనా సమ్మక్క, సారలమ్మ పోరాటం గురించి, వారి త్యాగం గురించి విద్యార్థినీ, విద్యార్థులు అధ్బుతంగా ప్రదర్శించారు. ఈ కార్నివాల్ లో ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమ, రేణుక, సునిత, అంజిలినా, శిల్ప, సౌజన్య. ప్రశాంతీ ఇతర ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## నాయకత్వం మీది నమ్మకం మాది

### గెలుపు మనది అభివృద్ధి లక్ష్యం

### అరుణ్ పటేల్ అండతో ఖాసీం గౌడ్ గెలుపు

### బాలకృష్ణ నగర్ ను ఖాసీం గౌడ్

### 421 భారీ మెజారిటీతో ఘనవిజయం



**ఉప్పల్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)** వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ లో గల బాలకృష్ణ నగర్ కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో యువ నాయకుడు మనందరి ఆత్మీయుడు ఆకారపు అరుణ్ పటేల్ బలపరిచిన అభ్యర్థి ఖాసీం గౌడ్ 421 ఓట్ల మెజారిటీతో అద్భుత విజయాన్ని అందుకున్నారు.ఈ విజయం కాలనీ ప్రజలకు, అభివృద్ధికి దక్కిన గౌరవం. ఖాసీం గౌడ్ కి మద్దతు తెలిపి గెలిపించిన కాలనీ వాసులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి అరుణ్ పటేల్ నాయకత్వంలో మన కాలనీ మరిన్ని అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆశిస్తున్నాము.

## ఉప్పల్ మిని శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

### - అన్నమయ్య సంకీర్తనలచే వెంకటేశ్వర స్వామికి నీరాజనం



**ఉప్పల్ ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి** ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం శ్రీమాన్ శ్రీ శ్రీ శ్రీ తాళ్ళపాక స్వామి జి దివ్య మంగళ శాసనాలతో అన్నయ్య సేవ నాట్య గురువులు నళిని శేషం, శ్రీమతి రేణుకా ప్రసాద్ రేవతి ప్రసాద్ శిష్య బృందం "అన్నమయ్య సంకీర్తన నృత్య రూపకం " లో అన్నయ్య సంకీర్తనలతో ఆ శ్రీ వెంకటేశ్వర స్వామికి నీరాజన అర్పించారు. ఆగమ నాభిల ాషులు మీనాక్షి శ్రీని ాస్ ముఖ్య అతిథు లుగా విచ్చేసి కళాకారులు అభినందించారు. దేవిక, శ్రీహిత, ప్రదీప్త, మిథుశ, అనేక, ఇరా,శాన్వి, తనుశ్రీ, నీతిక్ష, ఆర్య, వీరింద, ఆర్య, వారి తన్వి, హర్షిత, కనిష్క, ఆరాధ్య మొదలైన వారు పాల్గొన్నారు.



## క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమములో పాల్గొన్న కొమిరిశెట్టి సాయి బాబా



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం నల్లగండ్ల డివిజన్‌లోని గౌలిదొడ్డిలో ఆర్.ఎల్.వై. వస్తాద్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా హాజరయ్యారు.అలాగే ఈ కార్యక్రమం గచ్చిబౌలి మాజీ వార్డు సభ్యులు రాగం జంగయ్య యాదవ్ మరియు రాగం హరి శంకర్ యాదవ్ గారి ఆధ్వర్యంలో జరిగింది. టోర్నమెంట్‌లో ప్రతి మ్యాచ్‌ను 8 ఓవర్ల చొప్పున నిర్వహించారు.ఈ రోజు సెమీఫైనల్,ఫైనల్ మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా జరిగాయి.సెమీఫైనల్‌కు నాలుగు జట్లు అర్హత సాధించగా, అందులో రెండు జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి.ఫైనల్ పోటీలో రైజింగ్ స్టార్ జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచింది. ఛాలెంజర్స్ జట్టు రన్నరప్‌గా నిలిచింది.విజేత రైజింగ్ స్టార్ జట్టుకు రూ.10,000 నగదు బహుమతి, రన్నరప్ ఛాలెంజర్స్ జట్టుకు రూ.6,000 నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమం విజయవంతంగా ముగియగా, అతిథులు విజేతలకు ట్రోఫీలు నగదు బహుమతులు ప్రదానం చేశారు.



## బీరప్పగడ్డ ప్రజల ఆరోగ్యమే మా ప్రధాన లక్ష్యం

### - బిజెపి నాయకులు రాచకొండ శివ కుమార్



**ఉప్పల్ ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి** బీరప్పగడ్డ కమ్యూనిటీ హాల్‌లో బీరప్ప గడ్డ డివిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బిజెపి యువ నాయకులు రాచకొండ శివకుమార్ ఆధ్వర్యంలో శ్రీ అభయ ట్రస్ట్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఎంబిసి మొదటి చైర్మన్ తాడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ శివకుమార్ లాంటి యువ నాయకులకు రాజకీయాల్లో సరైన అవకాశాలు ఇస్తే, సమాజానికి మరింత సేవలు చేస్తారు సేవాభావం ఉన్న యువత ముందుకు రావాలి. అలాంటి నాయకత్వం భవిష్యత్తు రాజకీయాలకు అవసరం."అని పేర్కొన్నారు అలాగే చిలకనగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గొనే శ్రీకాంత్ కూడా యువత సేవా భావాన్ని ప్రశంసించారు వందలాది మంది ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు రక్తపోటు, షుగర్, సాధారణ ఆరోగ్య పరీక్షలు ఉచిత మందుల పంపిణీ నిపుణులైన వైద్యుల ప్రత్యక్ష సలహాలు ప్రజల ఆరోగ్యం కాపాడటం మాటల్లో కాదు కార్యక్రమం చేసి చూపించాలి అనే నమ్మకంతో ఈ శిబిరాన్ని నిర్వహించాం. బీరప్పగడ్డ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఎప్పుడూ ముందుంటాం శివకుమార్ అన్నారు

## బాకారం గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

### - గ్రామంలో అండర్ డ్రైనేజ్ పనుల ప్రారంభం

### - గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్

**మొయినాబాద్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం పరిధిలోని బాకారం జాగీర్ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ శ్రీకారం చుట్టారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఆదివారం గ్రామపం చాయతీ పరిధిలోని 8వ వార్డులో ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగుపర్చడం, మౌలిక వసతులను అభివృద్ధి చేయడం, కాలువల నిర్మాణం వంటి పనులను ప్రాధాన్యతగా తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు .ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులందరూ సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. వార్డు సభ్యులు



కొంతం నాగేశ్వర్ రెడ్డి, రాధిక రాఘవరెడ్డి, ఉమారాణి బిక్షపతి గౌడ్, బంధి అనిల్ కుమార్, ఉపేందర్ యాదవ్, కొండకల్ల రవి, కొండకల్ల అమృత ఎల్లయ్య, కొండకల్ల స్వాతి మహేందర్, దినేష్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.
అలాగే నాయకులు కొండకల్ల శ్రీకాంత్, రాజేందర్ రెడ్డి, సారా రవి, వడ్డే శివ, బంటు నరసింహతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది మహిపాల్ మరియు గ్రామస్థులు హాజరయ్యారు. గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సర్పంచ్ పిలుపునిచ్చారు,

## రాజన్న బరోసా పథకం కింద రూ.51,000 ఆర్థిక సాయం

### -మొయినాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గరుగు రాజు చెక్కు అందజేత

**మొయినాబాద్, ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గరుగు రాజు ఆధ్వర్యంలో రాజన్న బరోసా పథకం కింద ఆర్థిక సహాయం అందజేశారు. చిలుకూరు స్థానిక ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాజన్న భరోసా ద్వారా మంగలి శాంతమ్మ రెండో కుమార్తెకు అక్షరాల రూ.51,000 చెక్కును ఈ రోజు అందించారు.ఈ సందర్భంగా గరుగు రాజు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు తమ వంతు సహాయం అందించడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. రాజన్న బరోసా పథకం ద్వారా అవసరమైన కుటుంబాలకు



నిరంతరం సహాయం అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు.గ్రామ ప్రజలు ఈ సహాయంపై హర్షం వ్యక్తం చేస్తూ, సామాజిక బాధ్యతతో ముందుకు వస్తున్న నాయకత్వాన్ని అభినందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దిల్ సుఖ్ నగర్‌లో ఘనంగా ప్రారంభమైన వైశ్యరాజు జ్యూయలర్స్ నూతన షోరూమ్



దిల్ కుష్ ఆభరణాలు, ఆహ్లాదకర ఆఫర్లతో దిల్ సుఖ్ నగర్, మెయిన్ రోడ్డులో వైశ్యరాజు జ్యూయలర్స్ వారి నూతన షోరూమ్ నేడు ఘనంగా ప్రారంభమైంది. ఈ శుభకార్యాన్ని ప్రముఖ సినీనటి అనుపమ పరమేశ్వరన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. మొదటి కొనుగోలును గౌరవనీయులు శ్రీ జామి భోజరాజు గారు చేసి శుభారంభాన్ని మరింత ప్రత్యేకంగా నిలిపారు.సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వైశ్యరాజు భద్రగిరి రాజు గారు మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ఇది మా రెండవ బ్రాంచ్ కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరిని ఆకట్టుకునే అద్భుతమైన డిజైన్లు, విస్తృత శ్రేణుల కలెక్షన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రారంభోత్సవ ఆఫర్ గా అన్ని రకాల 22ఖు బంగారు ఆభరణాలు పై ఫ్లాట్ 6% తరుగుకే ఆభరణాలును పొందవచ్చు. ఎయా ఎశ్రీఖతీఈఎ, జుఖీ జశీశ్రీశీతీ, ×+× ఎవతీఅటఅవస ణఖుఎశీఅస ఝుతీఫ్ం =o. 49,500/- నుండి ప్రారంభం. అలాగే సాదారణ వెండి వస్తువులపై తరుగు లేదు, మజూరి లేదు, +ూ ని కూడా మీ తరుపున మీమే చెల్లిస్తాము. అదనముగా కేజి వెండి వస్తువుల కొనుగోలు పై కేజి కి 15,000/- వరకు తగ్గింపు. ఈ ఆఫర్ కొన్ని రోజులు మాత్రమే! ప్రతి ఒక్కరూ షోరూమ్‌కు విచ్చేసి, ప్రత్యేక డిజైనర్ కలెక్షన్లు ఎంపిక చేసుకొని ఈ అద్భుత ఆఫర్లను వినియోగించుకోవాలని సంస్థ తరఫున కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ శ్రీ వైశ్యరాజు ఫల్గుణరాజు గారు, డైరెక్టర్లు శ్రీ వైశ్యరాజు నరేష్ రాజు గారు మరియు శ్రీ వైశ్యరాజు కిరణ్ కుమార్ రాజు గారు పాల్గొన్నారు.

## హయత్ నగర్ లో ఘనంగా డ్రీమ్ స్పేస్ ఎలక్ట్రికల్ షోరూమ్ ప్రారంభోత్సవం

**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి)**

హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రీమ్ స్పేస్ ఎలక్ట్రికల్ వెహికల్ షోరూంను డ్రీమ్ స్పేస్ గ్రూప్ భాగస్వామి నూనె సందీప్ ఆదివారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న కాలుష్య సమస్యలకు పరిష్కారం కేవలం ఎలక్ట్రికల్ వాహనాలేనని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడమే మన బాధ్యత, అందుకే ఈ వ్యాపారం లోకి అడుగుపెట్టడం జరిగిందన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలతో పోలిస్తే ఎలక్ట్రికల్ వాహనాల నిర్వహణ ఖర్చు చాలా తక్కువ అని, సామాన్యుడికి ఇది ఆర్థికంగా ఎంతో ఊటన కలిగిస్తుందని ఒకసారి చార్జింగ్ చేస్తే కిలోమీటర్ల వరకు ప్రయాణించే విసులుబాటు, ఆధునాతన టీచర్లు మా షోరూంలో లభించే వాహనాలు అత్యాధునిక లిథియం అయాన్ బ్యాటరీ టెక్నాలజీతో రూపొందించబడ్డాయి అన్నారు. స్మార్ట్ కనెక్టివిటీ ఫాస్ట్ ఛార్జింగ్ సుదీర్ఘ వారంటీ వంటి ఫీచర్లు కస్టమర్లకు లభిస్తాయి అన్నారు. అమ్మకాల అనంతర సేవలు కేవలం వాహనాలు అమ్మడమే కాకుండా బెస్ట్ ఇన్ క్లాస్ సర్వీసింగ్ స్పేర్ పార్ట్స్ అందుబాటులో ఉంచడమే మా ప్రాధాన్యత అని కస్టమర్ల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. హయత్ నగర్ లోని సన్రైజ్ హాస్పిటల్ ఎదురుగా ఇవి వెహికల్ షోరూం ప్రారంభించడం జరిగిందన్నారు. ఇది




ఎలెస్కో కంపెనీ బ్రాండ్ అని, ఇందులో బ్రోచ్, బ్రోచ్ బ్రో, ఈ రాయల్ సూపర్ వన్ అనే మూడు వేరియన్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. బ్యాటరీ వారంటీ మూడు సంవత్సరాలు, చార్జర్ వారంటీ ఒక సంవత్సరం, మోటారు వారంటీ ఒక సంవత్సరం ఉంటుందన్నారు. ఒకసారి ఛార్జ్ చేస్తే 120 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు అన్నారు. బ్రోచ్ మోడల్ 85,000, బ్రోచ్ ప్రో 90,000, ఈ రాయల్ వన్ సూపర్ 95,000 ధరల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. కస్టమర్లకు ఈఎంఐ సేవలను కూడా త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన తెలిపారు.

# కనకమామిడి గ్రామంలో ముందస్తు చర్యలు

**- నీటి సరఫరా అంతరాయం లేకుండా నూతన పైప్ లైన్ ప్రారంభం**

**- గ్రామ సర్పంచ్ శ్రీ దివ్య మురళీధర్ రెడ్డి**



**మొయినాబాద్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):**మొయినాబాద్ మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోకుండా గ్రామ పంచాయతీ ముందస్తు చర్యలు చేపట్టింది. గ్రామ సర్పంచ్ దివ్య మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన రహదారి పనుల కారణంగా తలెత్తే సమస్యలను దృష్టిలో ఉంచుకుని నూతన పైప్‌లైన్ పనులను ప్రారంభించారు.ప్రధాన రహదారి నిర్మాణంలో భాగంగా ఉన్న తవ్వకాల వల్ల మిషన్ భగీరథ వాటర్ సప్లై నిలిచిపోయే అవకాశం ఉన్నందున, సంగమేశ్వర స్వామి ఆలయం నుండి గ్రామం వరకు కొత్త పైప్‌లైన్ వేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ స్వయంగా ప్రారంభించి, గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరా నిరంతరం కొనసాగుతుందని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కనకమామిడి గ్రామ సర్పంచ్ దివ్య మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ....గ్రామ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, అయితే ప్రజల మౌలిక అవసరాలు దెబ్బతినకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం తమ బాధ్యత అని తెలిపారు. గ్రామంలో ఎటువంటి నీటి కొరత తలెత్తకుండా పంచాయతీ కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గణేష్ రెడ్డి, మాధవ రెడ్డి, వార్డు సభ్యులు రామ్ రెడ్డి, మల్లా రెడ్డి, హరేందర్, శ్రీనివాస్, జగన్, పద్మారావు, మల్లారెడ్డి, పాండు రంగారెడ్డి, బాల మల్లేష్, రవి, పాండురంగం, ఎం. శ్రీనివాస్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని, మౌలిక వసతుల పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలని కనకమామిడి గ్రామ సర్పంచ్ ఈ దివ్య మురళీధర్ రెడ్డి పిలుపునిచ్చారు,



## నేర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ చైర్మన్ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం



**ఉప్పల్ ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి** నేర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి ట్రస్ట్ చైర్మెన్ నేర్ధం భాస్కర్ గౌడ్ డాక్టర్ నేర్ధం మనుషా గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష అద్దాల పంపిణీ హోమియోపతి మెడిసిన్స్ ని ఇవ్వడం జరిగిందిసత్తి రెడ్డి స్కూల్ నోబిల్ రెడ్డి ఈ కార్యక్రమానికి స్థానిక కాలనీ సంఘాలు అధ్యక్షులు ఓం ప్రకాష్ ప్రభాకర్ రెడ్డి సుదర్శన్ రెడ్డి అంజయ్య శ్రీనివాస్ కొండల్‌బాల్ రెడ్డి శ్రీకాంత్ నాగరాజుచిలకనగర్ డివిజన్ సీనియర్ నాయకులు జగదీష్ రవీందర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి రవీందర్ ముదిరాజ్ పిట్టల నరేష్ సత్తుపల్లి రాజు గౌడ్ నర్సింగ్ రావు తిరుపతిపాపిరెడ్డి సికందర్ అక్రమ్ మానవసేవే మాధవ సేవ నిర్వచనానికి ఇలాంటి సేవా కార్యక్రమాలను చేయడం చాలా సంతోషకరం సుమారు 500 మందికి ఉచిత కంటి అద్దాలను హోమియోపతి మందులను పంపిణీ కార్యక్రమాలు చేయడం జరిగింది

## రంజాన్ కిరాణా కిట్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహ్మాద్ ఫయాజ్




**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హైదర్ నగర్ డివిజన్ లో ఆది వారం సాయంత్రం రంజాన్ మాసంలో ఉపవాసంలో ఉన్న వారితో పాటు నిరుపేదలకు రంజాన్ కిట్లను అందజేసిన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫయాజ్. ఈ సందర్భంగా మసీదు సమీపం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అక్కడికి వచ్చిన పలువురికి కిట్లను అందించే యడం తన కెంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. హైదర్ నగర్ డివిజన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ లేబర్ సేల్ హైదర్ నగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమం విజయ వంతం కావడానికి నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఏడాదిలో ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో తన వంతు కొంతైనా సహాయం చేయ డానికి ముందుకు వస్తున్న తనకు ప్రతి ఒక్కరి ఆశీస్సులు ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాపకాల సందడి...పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- 2003--04 పదో తరగతి బ్యాచ్ కలయిక**

**- గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు**



**చేవెళ్ల ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని గుండాల గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 2003--2004 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకున్న సహపాఠులు, ఉపాధ్యాయులు పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గురువుల మార్గదర్శకత్వం తమ జీవిత ప్రయాణంలో ఎంతో ఉపయోగపడిందని పేర్కొన్నారు. పాఠశాల రోజుల అనుభవాలను పరస్పరం పంచుకుంటూ ఆప్యాయ వాతావరణంలో కార్యక్రమం కొనసాగింది. పూర్వ విద్యార్థులు విద్యార్థి దశలో ఉపాధ్యాయులు అందించిన మార్గ నిర్దేశం తమ విజయాలకు పునాది వేసిందని భావోద్వేగంతో తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు జయసింహ రెడ్డి, ఆశీర్వాదం, శ్రీనివాస్ చారి, రాములు, రాంరెడ్డి, బాల్ రాజ్, హరికృష్ణ, ప్రమీళ పాల్గొన్నారు.


## ది చెన్నై సిల్క్స్ వెడ్డింగ్ సిల్క్స్ ఫెస్టివల్ ప్రారంభం




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం వై జంక్షన్ లో గల ది చెన్నై సిల్క్స్ లో ముహూర్త సీజన్ పురస్కరించుకుని వెడ్డింగ్ సిల్క్ ఫెస్టివల్ ను స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రముకులచే కొత్త సిల్క్ బ్రైడల్ సెక్షన్, సరి కొత్త ఆఫర్స్ ప్రారంబించారు. దీనిలో భాగంగా వెడ్డింగ్ కొనుగోలు పై ప్రత్యేక గిఫ్ట్ వోచర్ అందిస్తున్నట్లు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏజీఎం మహేష్, మేనేజర్ నాగేందర్, త్యాగరాజు తెలిపారు.

## కాలనీ సంక్షేమ సంఘం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి కృషి చేయాలి

### - టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** స్థానిక అసోసియేషన్లు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి కృషి చేయాలని టి పి సి సి ఉపాధ్య క్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. బాలానగర్ డివిజన్ డి సంజీవయ్య కాలనీ, అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ఆదివారం రమేష్ నీ నియో జకవర్గ పార్టీ కార్యాలయం హేమ దుర్గా భవన్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనఆశీర్వాదం తీసుకున్నారు. అధ్యక్షుడిగా ఆరెపుల సాయి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా మంత్రి వినోద రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా లక్ష్మణ్, ట్రెజరర్ గా అని ల్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, థామస్ తదితరులు పాల్గొన్నారు.


## 'వైశ్య రాజు జ్యువెలర్స్' నూతన బ్రాంచ్ చైతన్యపురిలో ఘన ప్రారంభోత్సవం..

### ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీనటి అనుపమ పరమేశ్వరన్



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** చైతన్యపురి ప్రధాన రహదారిలో 'వైశ్య రాజు జ్యువెలర్స్' నూతన షోరూమ్ శనివారం ఘనంగా అత్యంత వైభవంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి అనుపమ పర మేశ్వరన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి నిర్వాహకులతో కలిసి జ్యువెలరీ షోరూమ్‌ను సంప్ర ˇదాయబద్ధంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ ఆభరణాలు భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయని, మహిళల అందాన్ని మరింత మెరుగు పరచడంలో నగల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. విశ్వసనీయత, నాణ్యత, వినియోగదారుల నమ్మకం ఇవే ఒక ఆభరణాల సంస్థ విజయానికి మూలాధారాలని వారు పేర్కొన్నారు. విని యోగదారులకు విశ్వాసంతో పాటు అందుబాటు ధరల్లో ఉత్తమ నాణ్యత గల నగలను అందించాలని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. షోరూమ్‌లో బంగారం, వజ్రాలు, వెండి ఆభరణాలతో పాటు ఆధునిక డిజైన్ల కలెక్షన్లు అందు బాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి వర్గానికి తగిన రీతిలో ప్రత్యేక ఆఫర్లు, ప్రారంభోత్సవ రాయితీలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రారంభోత్సవ వేడుకకు స్థానిక వ్యాపారవేత్తలు, ప్రముఖులు, వినియోగదారులు పెద్ద సంఖ్యలో హాజరై అభినందనలు తెలిపారు.

# హైదరాబాద్ నగరంలోని ప్రముఖ వేదికలో ఘనంగా నిశ్చితార్థ వేడుకలు



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** నగరంలోని జల విహార్ ఫంక్షన్ హాల్, నెక్లెస్ రోడ్ లో అయ్యప్ప సొసైటీ రాజు కుమారుడి నిశ్చితార్థ వేడుక శుభకర వాతావరణంలో, కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలో ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. ఈ కార్యక్రమానికి రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. కమిటీ సభ్యులు సూర్యనారాయణ, జి. ప్రసాద్, కుమార్, శ్రీధర్ రావు, డాక్టర్ శ్రీనివాస్ దంపతులు, రమేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని కాబోయే వధూవరులను దీవించారు. ఈ సందర్భంగా జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజు కుటుంబానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. నూతన వధూవరులు ఆయురారోగ్యాలతో, ఆనందసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తూ అక్షింతలు వేశారు. సాంప్రదాయబద్ధంగా జరిగిన ఈ నిశ్చితార్థ వేడుకలో అతిథులందరూ సంతోషం వ్యక్తం చేస్తూ, కొత్త జీవితాన్ని ఆరంభించబోతున్న జంటకు శుభాకాంక్షలు తెలిపారు. రాజు కుటుంబ సభ్యులు కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించగా, హాజరైన వారందరూ వేడుకను ఆనందంగా ఆస్వాదించారు.

# బాలాజీనగర్ హౌసింగ్ బోర్డు కాలనీలో వాసవి క్లినిక్ ను ప్రారంభించిన సాధు ప్రతాప్ రెడ్డి



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీనగర్ హౌసింగ్ బోర్డు కాలనీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నూతనంగా నిర్మించిన వాసవి క్లినిక్ ను కాలనీ అధ్యక్షులు సాధు ప్రతాప్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీలో ఆరోగ్య సేవల విస్తరణకు ఇది కీలక అడుగు అని ఆయన పేర్కొన్నారు. ఈ క్లినిక్‌లో జనరల్ ఫిజీషియన్‌గా డా. ఎ.హరితేజ, హోమియోపతి వైద్యురాలిగా డా. జె.గౌతమి సేవలు అందించనున్నారు. కాలనీ ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఆసుపత్రిని నిర్మించి ముందుకు వచ్చిన వైద్యులను కాలనీ అధ్యక్షులు ప్రత్యేకంగా అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో కాలనీ వాసులు ఇకపై దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని ఆయన తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాలనీ వైస్ ప్రెసిడెంట్ చంద్రరెడ్డి, బలునాయక్, జనరల్ సెక్రటరీ రామరాజు, ట్రెజరర్ ఉదయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ సిద్ధ రెడ్డి, తదితర కాలనీ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు. ఈకార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సాగింది. స్థానిక ప్రజలు కూడా క్లినిక్ ప్రారంభంపై హర్షం వ్యక్తం చేస్తూ, ఈ సేవలను సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు. కాలనీ అభివృద్ధి దిశగా ఇది మరో ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఆత్మీయత..మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

### - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

### - తంగడపల్లి సర్పంచ్ పామేన రాములు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే



**చేవెళ్ల ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):**పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరుల ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామ సర్పంచ్ పామేన రాములు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. తంగడపల్లి మజీద్ వద్ద ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో సామూహిక నమాజ్ అనంతరం ఎమ్మెల్యే ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలకు దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఇఫ్తార్ విందులు ఆత్మీయతకు, మత సామరస్యానికి ప్రతీకలని అన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడుతూ, అన్ని మతాలు చెప్పేది ఒకటేనని, మనుషులంతా సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. ఇఫ్తార్ విందులో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో కులమతాలకు అతీతంగా గ్రామ పెద్దలు, ముస్లిం యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

**అల్వాల్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి )**అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ శివనగర్ వాసులు తమ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ప్రత్యేకంగా కలిశారు. శివాలయం నుండి వెళ్తున్న హై టెన్షన్ వైర్ ను అండర్ గ్రౌండ్ కేబుల్ గా మార్చాలని కోరారు. దినకర్ నగర్ కాలనీ వెస్ట్ వెంకటాపురం కాలనీ వాసులు రోడ్ నెం 15లో సిసి రోడ్డు వేయాలని ఇతర సమస్యలను విన్నవించారు. కాలనీవాసుల నుండి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనిల్ కిషోర్ గౌడ్, దేవయ్య గౌడ్, ప్రవీణ్, వెంకట్ రావు, సాయి, సంతోష్, నాగరాజ్, వెంగళ్ రావు, నవీన్, మల్లేష్ ఎమ్మెల్యే ను కలిసిన వారిలో ఉన్నారు



# దామరగిద్దలో మట్టి మాఫియా దందా

- ప్రభుత్వ భూములపై యథేచ్ఛగా తవ్వకాలు
- రాత్రి వేళలో జోరుగా అక్రమ రవాణా
- అక్రమ మట్టి తరలిస్తే చర్యలు తప్పవు
- చేవెళ్ల తాహసిల్దార్ కృష్ణయ్య



**చేవెళ్ల ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ, మండల పరిధిలో ప్రభుత్వ భూముల నుంచి అనుమతి లేకుండా మట్టిని యాత్తేచ్చగా తరలిస్తున్నారు. సంబంధిత అధికారులు నామమాత్రం గా తనిఖీలు చెప్పడంతో వ్యాపారులు ఇష్టరాజ్యంగా తవ్వకాలు జరుపుతూ అక్రమ దందా కొనసాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దామరగిద్ద రెవిన్యూ పరిధిలోని 153సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో అనుమతి లేకుండా జేసీబి సహాయంతో తీసిన మట్టిని ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. దామరగిద్ద రెవిన్యూ లో తవ్వకాలు చేసి బస్తేపూర్ శివారులో కొత్తగా ఏర్పాటు చేసిన ఫామ్ ల్యాండ్ వెంచర్ కు మట్టిని తరలిస్తున్నారు.

ఈ తతంగం అంతా రాత్రి పూట, అధికారులు అందుబాటులోలేని శని, ఆదివారాలలో జోరుగా సాగుతుందని విమర్శలు వస్తున్నాయి.ఇష్ట రాజ్యాంగ మట్టి తవ్వకాలతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని,తవ్విన ప్రదేశాలలో ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారుతున్నాయని, స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

**ఫిర్యాదులు ఉన్న నామ మాత్రం తనిఖీలు**

స్థానికుల నుంచి అధికారులకు పిర్యాదులు అందినప్పటికీ సంబంధిత అధికారులు కేవలం నామమాత్రంగా తనిఖీలకే పరిమితమవుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టబడ్డ ట్రాక్టర్లను రాజకీయ ఒత్తిడి కారణంగా వదిలేస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో ఇష్ట రాజ్యంగ తవ్వకాలు జరుపుతూ అడ్డు అదుపు లేకుండా దందా సాగిస్తున్నారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని తనిఖీలు ముమ్మరం చేసి అక్రమంగా మట్టిని తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ పనులకే అనుమతి కావాలిప్రభుత్వ పనులకు మట్టి,కావాలంటేనే సంబంధిత అధికారుల అనుమతులు కావాల్సి ఉంటుంది. అలాంటి రూల్స్ తమకేవి వర్తించవు అనే రీతిలో మట్టి మాఫియా కొనసాగుతుంది.

**రిపోర్టర్ల పై దురుసు వైఖరి**

మేము ఇప్పటివరకు ఎప్పుడు ఎలాంటి పర్మిషన్ లు తీసుకోలేదు తీసుకోము ఏం చేసుకుంటారో చేసుకోండి ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి... రిపోర్టర్లు అయితే అక్కడే ఉండాలి ఇక్కడ రావద్దు. ఎన్నో రోజులుగా ఇలా మట్టి తవ్వకాలు జరుపుతున్నాం ఇప్పటికీ ఏ రిపోర్టర్ రాలేదు. మీరు ఎవరు చెప్తే వచ్చింద్రు ఏ కులం మీది అంటూ బెదిరించిన ట్రాక్టర్ యజమాని బోడ దావీదు ( దామోదర్ )

**అక్రమంగా తరలించే వారిపై చర్యలు తప్పవు**
**తహసీల్దార్ కృష్ణయ్య**



ప్రభుత్వ భూములలో అక్రమంగా మట్టిని, మోరని తరలించకుండా చర్యలు తీసుకుంటాము. అక్రమంగా తరలించే వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాకినేని యాక నారాయణ**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి) :** 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాకినేని యాక నారాయణ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ఆదేశాల మేరకు వసంత నగర్ డివిజన్ పరిధిలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాకినేని యాక నారాయణ (వినోద్), విజయలక్ష్మి ఆధ్వర్యంలో ధర్మారెడ్డి కాలనీ ఫేస్ టు శ్రీ గణపతి కళ్యాణ మండపంలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మారెడ్డి కాలనీ ఫేస్ టు, కాలనీ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, సెక్రటరీ దయాకర్ గుప్తా, ఈసీ మెంబర్ శివప్రసాద్, ప్రభు ప్రభు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపల్లిలో బీజేపీ జెండా ఆవిష్కరణ

**రాబోయే ఎన్నికలే లక్ష్యంగా కార్యకర్తల సమరశంఖం**



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి)**మర్రిపల్లి గ్రామ పరిధిలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఉత్సాహ భరిత వాతావరణంలో ఘనంగా జరిగింది.బూత్ అధ్యక్షుడు శ్రీశైలం పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రవ ంలో పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు.మద్ది సిద్ధార్ రెడ్డి,పిల్లి శ్రీనివాస్ యాదవ్,చరణ్ రెడ్డి,మద్ది శ్రీకాంత్ రెడ్డి,గూడెపు మధు గౌడ్(ఓబీసీ మోర్చా)రాజు సెంట్రాల్ బిజెపి 52 డివిజన్ వైస్ ప్రెసిడెంట్,కట్ట సాయి కిరణ్ గౌడ్,నరేష్, (బీజేవైఎం)శ్రీహరి,వేమన(గౌరెల్లి గ్రామ బిజెపి అధ్యక్షుడు)నితీష్ పాల్గొనగా ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ, రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో పెద్ద అంబర్‌పేట్ డివిజన్‌లో కాషాయ జెండా ఎగురవేయడమే మన లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. పెద్ద అంబర్‌పేట్ గడ్డపై బీజేపీ విజయానికి పునాది మర్రిపల్లి నుంచే పడాలి. కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి పార్టీ సిద్ధాంతాలను వివరించాలి అని నాయకులు ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొని, జై భారత్ – జై శ్రీరామ్ నినాదాలతో గ్రామాన్ని హోరెత్తించారు.

# హయత్ నగర్ లో ఘనంగా భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రారంభోత్సవం

**బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి చేతుల మీదుగా 24వ బ్రాంచ్ ప్రారంభోత్సవం**



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి)** భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 24వ బ్రాంచ్ హయత్ నగర్ విజయవాడ జాతీయ రహదారి ప్రక్కన ఆదివారం బ్యాంక్ చైర్మన్ శ్రీ చెరుకూరి కృష్ణమూర్తి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హయత్ నగర్ పరిసర ప్రాంతాల కస్టమర్లకు తమ యొక్క సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు 24 వ బ్రాంచ్ హయత్ నగర్ లో ఏర్పాటు చేయడం గర్వంగా ఉందన్నారు. ప్రతి కస్టమర్ కు నాణ్యమైన సేవలను వేగవంతంగా అందించేందుకు తమ భద్రాద్రి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎంతగానో కృషి చేస్తుందన్నారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రంగారెడ్డి జిల్లా సహకార అధికారి, జాయింట్ రిజిస్టర్ సి. సుధాకర్ విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఫెడరేషన్ కార్యనిర్వాహక అధ్యక్షులు మదన గోపాల స్వామి క్యాష్ కౌంటర్, అనుబోస్ ఇన్స్టిట్యూట్ టెక్నాలజీ చైర్మన్ శ్రీ తులసిల భరత్ కృష్ణ సేఫ్ డిపాజిట్ లాకర్స్, గోల్డ్, సేఫ్ లాకర్లను మాలాజి రాము, కంప్యూటర్ కౌంటర్లను ప్రత్యేక అతిధిగా విచ్చేసిన బ్యాంకు యజమాని శ్రీనివాసరెడ్డి ఘనంగా ప్రారంభించారు. అంగరంగ వైభవంగా నిర్వహించిన భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 24వ హయత్ నగర్ బ్రాంచ్ మేనేజర్ ఎం.వి సత్యనారాయణ ఆధ్వర్యంలో తమ సిబ్బందితో కలసి ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి బ్యాంక్ డైరెక్టర్లు దేవత రాజారావు, వేములపల్లి వెంకటేశ్వరరావు, మద్ది పిచ్చయ్య, రంగ శ్రీనివాసరావు, ఇతర బ్రాంచీల మేనేజర్లు రామారావు, శ్యాంసుందర్, కమలాకర్, జగన్మోహన్ రావు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# బొల్లారం పిఎస్ వద్ద బిజెపి ఆందోళన



**అల్వాల్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)** బొల్లారం పిఎస్ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావును చట్టవిరుద్ధంగా అరెస్టు చేసి మచ్చ బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఆకస్మిక అన్యాయమైన చర్య పార్టీ నాయకులు కార్యకర్తలలో విస్తృత ఆందోళనను సృష్టించింది. అక్రమ అరెస్టును తీవ్రంగా నిరసిస్తూ రాష్ట్ర అధ్యక్షుడికి తమ సంఘీభావం తెలియజేయడానికి పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు పోలీస్ స్టేషన్ వద్ద గుమిగూడారు. ఈ అప్రజాస్వామిక చర్యను ఖండిస్తూ ఆయనను వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు. ఇటువంటి చర్యలు తమ నిబద్ధతను బలహీనపరచవని ప్రజాస్వామ్య విలువలు ప్రజల హక్కుల కోసం తాము దృఢంగా నిలబడతామని పార్టీ క్యాడర్ నొక్కి చెప్పింది. మోయి సుజాత, పద్మిని, కరుణ శ్రీ, అనురాధ, మురళి, శ్రీనివాస్, గోపి, శేఖర్, కార్తీక్, వెంకటేష్, అజయ్ రెడ్డి, మాచర్ల శీను, లక్ష్మణ్, రాజారెడ్డి, ప్రదీప్, అంథోని తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**
**- దేవుని ఎర్రవల్లి వార్డులో నూతన ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం**

**చేవెళ్ల, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):** పేదల సొంతింటి కల సాకారం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల మున్సిపాలిటీ దేవుని ఎర్రవల్లి వార్డులో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇంటిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకటరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా గృహాలు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. గృహ పథకాల అమలులో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి, ధవల్గారి గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, నరేందర్ గౌడ్, మాణిక్య రెడ్డి, మల్లేష్, యాదిరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సన్మాన సభను విజయవంతం చేయాలి

**- 8వ వార్డు కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డి పిలుపు**

**- ముఖ్య అతిథులుగా మంత్రి, చీఫ్ విప్, మాజీ ఎంపీ హాజరు**



**చేవెళ్ల, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్‌లో నిర్వహించనున్న సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 8వ వార్డు కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డి కోరారు. ఉదయం 11 గంటలకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో సన్మాన సభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, కౌన్సిలర్లు బండారు శైలజా ఆగిరెడ్డి, బక్క రెడ్డి మాధవి యాదిరెడ్డి, సోలిపురం సుచిత బల్వంత్ రెడ్డి, ఫైండ్ల మధుసూదన్ రెడ్డి, మంగలి కళ్యాణి యాదగిరి, మద్దెల శ్రీనివాస్, తాళ్లపల్లి నర్సింహులు, కృష్ణ నాయక్‌లకు సన్మానం నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి హాజరవుతున్నారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సన్మాన సభను విజయవంతం చేయాలని ధవల్గారి గోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ప్రశాంతంగా టీజీ సెట్ ప్రవేశ పరీక్షలు: మండల విద్యాధికారి ఎం. గోపాల్



**పరిగి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల అలాగే మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలల్లో ఆదివారం టీజీ సెట్ ప్రవేశ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడినట్లు మండల విద్యాధికారి ఎం. గోపాల్ తెలిపారు. 6వ తరగతి ప్రవేశ పరీక్షను బాలుర పాఠశాలలో, 9వ తరగతి ప్రవేశ పరీక్షను బాలికల పాఠశాలలో నిర్వహించారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష రాయడానికి సౌకర్యాలు కల్పించారని అధికారులు వెల్లడించారు. కేంద్రాల వారీగా వివరాలు: 1) యంజెపి పరిగి బాలుర పాఠశాల (సెంటర్ కోడ్): 262810)కేటాయించిన విద్యార్థులు: 374హాజరైన వారు: 366గైర్హాజరు: 082) యంజెపి పరిగి బాలికల పాఠశాల (సెంట్ కోడ్) 262817)కేటాయించిన విద్యార్థులు: 360హాజరైన వారు: 349గైర్హాజరు: 11మొత్తంగా రెండు కేంద్రాల్లోనూ విద్యార్థుల హాజరు శాతం మంచి స్థాయిలో నమోదైంది. పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయని మండల విద్యాధికారి తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహన్ని ధ్వంసం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలి అంబేద్కర్ యూత్ సంఘం నాయకులు






**మోమిన్ పెట్ ఫిబ్రవరి 22( ప్రజా జ్యోతి)** మండలంలోని అమ్రాది కలాన్ గ్రామంలో శనివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు అంబేద్కర్ విగ్రహం మీద దాడి చేశారు దీంతో ఆదివారం గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వెంటనే స్పందించిన పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడికి పాల్పడ్డ దుండగులను విచారించి రెండు రోజులల్లో కఠిన చర్యలు తీసుకుంటామని మోమిన్ పేట్ ఎస్సై అరవింద్ తెలిపారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందు బస్సు ఏర్పాటు చేశారు. సంయమనం పాటించాలని అంబేద్కర్ అభిమానులను ఆయన కోరారు.

# డాక్టర్ ఏఎస్ రావు నగర్‌లో ఆభరణాల సందడి..

**- మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రత్యేక రాయితీలు**





**కాప్రా, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):** ప్రపంచ ప్రఖ్యాత ఆభరణాల సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఏఎస్ రావు నగర్ షోరూమ్‌లో వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్ల పండుగ ప్రారంభమైంది. ఫిబ్రవరి 22 నుంచి మార్చి 01, 2026 వరకు ఈ ఆఫర్లు అందుబాటులో ఉంటాయని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. ఈ ఆఫర్లను ప్రముఖ వైద్యులు డా. సుధా రాణి, డా. హరిత పాథేపు, డా. నినా ప్రారంభించారు. వారు మాట్లాడుతూ, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నాణ్యత, విశ్వసనీయతకు ప్రతీకగా నిలిచి, వినియోగదారుల విశ్వాసాన్ని ఎల్లప్పుడూ కాపాడుకుంటోందని తెలిపారు. ప్రత్యేక ఆఫర్లలో భాగంగా బంగారు ఆభరణాలపై ఆకర్షణీయ తగ్గింపులు, డైమండ్ జ్యువెలరీపై ప్రత్యేక డిస్కౌంట్లు, ఎంపిక చేసిన డిజైన్లపై అదనపు ప్రయోజనాలు, షాపింగ్‌పై గిఫ్ట్ వౌచర్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వివాహాలు, శుభకార్యాల సీజన్ దృష్ట్యా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వినియోగదారులకు సూచించారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, వినియోగదారుల సంతృప్తి, విశ్వాసమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం 12 దేశాల్లో 350కు పైగా షోరూమ్‌లతో సంస్థ సేవలందిస్తోందని, భారతదేశంలోనే 100కు పైగా షోరూమ్‌ల ద్వారా అత్యుత్తమ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. 1993లో స్థాపించబడిన ఈ సంస్థ ఆధునిక డిజైన్లు, నాణ్యమైన బంగారం, డైమండ్ ఆభరణాలతో ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖ బ్రాండ్‌గా ఎదిగి వినియోగదారుల ఆదరణ పొందుతోంది. కార్యక్రమంలో స్టోర్ హెడ్: మనోజ్ మైఖేల్, మేనేజర్లు: మిథున్, సల్మాన్, భాస్కర్, గిన్స్, కృష్ణవేణి, హుస్సేన్ పాల్గొన్నారు.

# మండల డ్రైవర్లకు అవగాహన సదస్సు

**కేశంపేట ఫిబ్రవరి 22 ( ప్రజా జ్యోతి)** రోడ్డు భద్రత అవగాహన సదస్సులో భాగంగా మండల డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణ పై ఆదివారం కేశంపేట మండల లోని ధవళగిరి వెంకటేశ్వర స్వామి ప్రాంగణంలో రాష్ట్ర ట్రెండ్ యూనియన్ బి.ఆర్.టి.యు ట్రాన్స్పోర్ట్ విభాగం మరియు షాద్నగర్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్ అధ్యక్షతనలో ముఖ్యఅతిథిగా వచ్చిన అత్తిన మౌని నాగేష్ కుమార్ హాజరై డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి డ్రైవర్లు పాల్గొన్నారు ఒక్కొక్క డ్రైవర్ దగ్గర 300 రూపాయలు కట్టించుకొని డ్రైవర్లకు అవగాహన కల్పించడమే కాకుండా వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే దిశగా దీ=ుఖ ట్రాన్స్పోర్ట్ వారి ఆధ్వర్యంలో 5 లక్షల ప్రమాద బీమా ఇన్సూరెన్స్ బాండ్లను పంపిణీ చేశారు అదేవిధంగా డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పై అవగాహన వాహనాల పార్కింగ్ విధానాలు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు డ్రైవర్ తమ భద్రతపై మరింత అవగాహన



పెంచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ గాజుల పార్టీ నరేష్ మండల పరిధిలోని డ్రైవర్లు కాకునూరు గ్రామానికి చెందిన కె రమేష్. నిర్ధవెల్లి ఎండి కాజా పాష ప్రకాష్ పల్లె శీను తో పాటు డ్రైవరు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# “అందరం క్రీడాకారులమే”

**-- సికింద్రాబాద్ పార్లమెంట్‌లో 35 వేల మందితో క్రీడా మహోత్సవం**

**. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో దేశంలో తొలిసారి పార్లమెంట్ స్థాయి క్రీడలు**

**. బస్తీల నుంచి భవిష్యత్ ఛాంపియన్ల దాకా -**

**- విశేష స్పందన పొందిన క్రీడా ఉత్సవం**

**. మూడు నెలల పాటు సాగిన క్రీడా సంబరాలు**

**-- లక్ష మంది లక్ష్యంగా వచ్చే ఏడాది**

**. దివ్యాంగులు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొన్న సికింద్రాబాద్ క్రీడా వేడుకలు**

**. ఓటమిలో ఓదార్పు.. గెలుపులో అభినందన**

**-- పీఎం మోడీ ప్రోత్సాహం క్రీడాకారులకు బలం**




**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 22.(ప్రజా జ్యోతి):** “అందరం క్రీడాకారులమే” అనే సందేశంతో కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పార్లమెంట్ జింఖానా మైదానం లో శనివారం నిర్వహించిన క్రీడా కార్యక్రమాలకు విశేష స్పందన లభించింది. దేశవ్యాప్తంగా తొలిసారిగా పార్లమెంట్ స్థాయిలో నిర్వహించిన ఈ క్రీడోత్సవం డిసెంబర్ 25, 2025 నుంచి మూడు నెలల పాటు కొనసాగింది. ఈ కార్యక్రమంలో సుమారు 35 వేల మంది యువత, మహిళలు, దివ్యాంగులు, జర్నలిస్టులు, కేంద్ర--రాష్ట్ర స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు. బస్తీల నుంచి వచ్చిన యువ క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సాహం అందించబడింది. మహిళా సంఘాలు, సాధారణ గృహిణులు కూడా ఉత్సాహంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ శ్రీ విద్యాసాగర్ రావు, మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ , బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణపై స్పందన ఎలా ఉందో కేంద్ర మంత్రి స్వయంగా తెలుసుకున్నారు. కేంద్ర మంత్రి మాట్లాడుతూ, దేశ జనాభాలో 20 శాతం యువత ఉన్నప్పటికీ క్రీడల్లో మనం వెనుకబడి ఉన్నామని, అయితే ఇప్పుడు ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులు మెరుగైన ప్రదర్శన ఇస్తున్నారని పేర్కొన్నారు. ఓటమి ఎదురైనప్పుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ క్రీడాకారులను ఓదారుస్తారని, గెలిచినప్పుడు ఫోన్ చేసి అభినందిస్తారని తెలిపారు. 2030 కామన్‌వెల్త్ క్రీడలు, 2046 ఒలింపిక్ క్రీడలు భారత్‌లో నిర్వహించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, లక్షలాది మంది యువతకు ఈ కార్యక్రమం స్ఫూర్తినిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది ఈ క్రీడా ఉత్సవంలో లక్ష మందికి పైగా పాల్గొంటారని విశ్వాసం వ్యక్తం చేశారు.

# దేవుండ్లను మొక్కడం తప్పేన!

**-అగ్రకులస్తులకేనా దేవుళ్ళు**

**-కుల దురాహంకారాన్ని పాతి పెట్టాలి**

**-పసిబిడ్డ ఉసురు తీసిన కేటుగాన్ని శిక్షించాలి**

**-సిఐటియు,ప్రజా సంఘాల మండిపాటు**



**తాండూరు ఫిబ్రవరి 22ప్రజా జ్యోతి :-** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర జాతరలో చాకలి కుటుంబంకి చెందిన మహిళా కూతురు 2 నెలల పసికందు ప్రాణం తీసిన అగ్రకుల పెత్తందారు అనబడే కేటుగాడిని వెంటనే అరెస్టు చేయాలని సిఐటియు, ప్రజా సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రోజు తాండూరు పట్టణంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ హక్కుల పోరాట సంఘం నాయకుడు కొత్తూరు చంద్రయ్య, కే ఎన్ పి ఎస్ జిల్లా నాయకుడు గుమ్మడి రత్నం లు మాట్లాడుతూ అగ్రకుల దురంకారులు ఓ పసి పాపను కాళ్లతో తన్ని హత్య చేసిన ఆ కేటుగాడిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. సాంకేతిక పరిజ్ఞానంతో దూసుకుపోతున్న నేటి కాలంలో ఈ కుల వివక్ష అంటరానితనం ఏంటని ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీల హక్కుల పోరాట సమితి ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ఇలాంటి కుల దురంకారాలు హత్యలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి తాండూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి సాదిక్ సంయోద్దీన్,ఆర్ఎంపీ డాక్టర్ మగ్దూం గౌస్, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు బలరాం, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు తానేష్ మాదిగ తదితరులు ఉన్నారు.

# దేశానికే దిక్సూచిగా కానున్న జిన్గూర్తి

**-మల్టీపర్పస్ ఆడిటోరియం భవనానికి శంకుస్థాపన**

**-ప్రతిభావంతులను వెలికి తీసే ప్రాంతంగా అభివృద్ధి**

**-కేంద్ర మంత్రి భూపతి రాజ్ శ్రీనివాస్ వర్మ**

**-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**

**-తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**





**తాండూరు ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి :-** దేశానికే దిక్సూచిగా కానున్న జిన్గూర్తి గ్రామ సమీపంలో గల ఏకలవ్య గ్రామీణ విద్యా వికాస్ ఫౌండేషన్ ఆదర్శవంతంగా నిలవ నుందని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం రోజు తాండూరు మండలం జిన్ గూర్తి గ్రామ శివారులో కొనసాగుతున్న ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించ నున్న మల్టీపర్పస్ ఆడిటోరియం భవనానికి కేంద్ర మంత్రి భూపతి రాజ్ శ్రీనివాస్ వర్మ, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బాగయ్యతో కలిసి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నేటి తరం పిల్లలకు మంచి సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే విధమైన ఈ ప్రాంతంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని గుర్తు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ మారుమూల ప్రాంతం అయిన జిన్గూర్తి గ్రామంలో ఏకలవ్య గ్రామీణ్ వికాస్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలు ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో తోడ్పడు తుందని చెప్పారు.విద్యను వ్యాపారం చేయకూడదనే ఉద్దేశ్యంతో కొనసాగుతున్న ఏకలవ్య ఫౌండేషన్ కు ఎల్లప్పుడూ తమ వంతు సహాకారం ఉంటుంద న్నారు.ధీర్ఘకాలిక లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ ఫౌండేషన్ అతి తక్కువ సమయంలోనే భారతదేశంలో ఉన్న అన్ని ప్రాంతల నుండి ప్రముఖులను కూడ ఫౌండేషన్ ఒకే వేదిక పైకి తీసుకు రాగలిగిందన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతం నుండి దేశానికి నాయకత్వం వహించే ఎంతో మంది నాయకులను, ఐఏఎస్ లను,శాస్త్రవేత్తలను, డాక్టర్స్ ను, లాయర్లను, అధికారులను ఎంతో మంది ప్రముఖులు ఈ ప్రాంతం నుండి అందించబోతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందరికి విద్యను అందించాలనే లక్ష్యంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సి యల్స్ పాఠశాలను తాండూర్ లో ఏర్పాటు చేయనుం దన్నారు. యువతకు సాంకేతిక విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో మన తాండూర్ లో ఏటీసీ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తాండూరు మున్సి పల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉత్తమ చంద్,చెన్గెష్ పూర్ సర్పంచ్ వై ప్రవీణ్ కుమార్ గౌడ్, పలువురు ప్రము ఖులు, అధికారులు, ఏకలవ్య ఫౌండేషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

**-- కౌన్సిలర్ సమీనా తాహేర్ అలీ**

**పరిగి 13వ వార్డులో పైప్‌లైన్ మరమ్మతులు పూర్తి**



**పరిగి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో డ్రైనేజీ పైప్‌లైన్ మరమ్మతు పనులు పూర్తయ్యాయని కౌన్సిలర్ సమీనా తాహేర్ అలీ తెలిపారు. వర్షాకాలంలో కాలనీలోని మురుగునీటి కాలువలు పొంగిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఓపెన్ డ్రెయినేజీ స్థానంలో కొత్త పైప్‌లైన్ నిర్మాణం చేపట్టినట్లు వివరించారు.వర్షపు నీరు సులభంగా పారే విధంగా పైపుల వ్యవస్థను అమలు చేసినట్లు తెలిపారు. ఈ పనుల ద్వారా కాలనీలో నెలకొన్న మురుగునీటి సమస్య పూర్తిగా నివారించబడిందని తెలిపారు. డ్రైనేజీ పనులతో పాటు సీసీ బెడ్ పై వున్న రహదారి పనులు కూడా చేపట్టినట్లు చెప్పారు. దీంతో మురుగునీరు పొంగిపోవడం, దుర్వాసన వంటి సమస్యలు తొలగిపోయి, వాహనాలకు అనుకూలంగా ఏర్పడిందన్నారు.ఈ పనులను 13వ వార్డు బీఆర్ఎస్ నాయకులు మీర్ తాహేర్ అలీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ చాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ సర్వర్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ మాజీద్, మిర్జా కైసర్ బేగ్, ఖదీర్ తదితరులు సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాలనీలో చాలా కాలంగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో డ్రైనేజీలో వ్యర్థాలు వేయకుండా ప్రజలు సహకరించాలని సూచించారు.

## మానసిక పరిస్థితి బాలేక వ్యక్తి ఒంటికి నిప్పంటించుకున్న సంఘటన



**కోటపల్లి ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):**కోటపల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామానికి చెందిన దుర్గం చెరువు రవి వయసు 30 సంవత్సరాలు వీరు మొత్తం ముగ్గురు అన్నదమ్ములు అనంతయ్య, రమేష్, రవి, వారిలో పెద్దవాళ్ళు అనంతయ్య రమేష్ కు పెళ్లిళ్లు అయినాయి, రవికి పెళ్లి కాలేదు. అయితే వీరు గత కొంతకాలంగా హైదంాబాదులో పని చేసుకుంటూ బతుకుతున్నారు అందరికంటే చిన్నవాడు అయిన రవి యొక్క మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతో హైద్రాబాద్ నుండి మోత్కుపల్లి తిరిగి వచ్చి మోతుపల్లి గ్రామంలో ఉంటున్నాడు. శనివారం సాయ ంత్రం సుమారు 5గంటల సమయంలో దుర్గం చెరువు రవి మోత్కుపల్లి హనుమాన్ టెంపుల్ దగ్గర ఒంటిపై పెట్రోల్ పోసుకొని తగలబెట్టుకున్నాడు ఇట్టి విషయం హైద్రాబాద్ లో ఉండే రవి అన్నలకు గ్రామస్తులు తెలియజేసి గాంధీ ఆసుపత్రికి రవి ని చికిత్స నిమిషం తరలించినారు. అనంతరం ఈ విషయంపై రవి అన్న అశోక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందనీ ఎస్సై శైలజ దాసు తెలిపారు.

## సొంతింటి కళ నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



**పెద్దేముల్ ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి:-** ప్రజా పాలనలో నిరుపేదల సొంతింటి కళ నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కి రుణ పడి ఉంటామని ఇందిరమ్మ ఇంటి యజమాని కుమ్మరి గణేష్ గుర్తు చేశారు. మా కుటుంబానికి సొంత ఇల్లు నిర్మించు కోవడానికి ఎంతో ఇబ్బంది పడ్డామని చెప్పారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఇల్లు లేని పేదలకు రూ 5 లక్షల ప్రభుత్వ సహాయంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి తాండూర్ ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి నిజం చేసారని చెప్పారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు సకాలంలో పూర్తి చేసుకున్నామని పెద్దేముల్ మండల కేంద్రానికి చెందిన కుమ్మరి గణేష్ దంపతులు హర్షం వ్యక్తం చేశారు. గృహ ప్రవేశం కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దార సింగ్ సతీమణి మాజీ సర్పంచ్ తారబాయి, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు అయినా గణేష్ దంపతులకు నూతన వస్త్రాలతో సన్మానించి అభినందిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు రియాజ్, పెద్దేముల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడగల బుజమ్మ,మాజీ సర్పంచ్ ఎర్ర బాలప్ప, గ్రామ కమిటీ అధ్యక్షుడు డి. వై. నర్సింలు, ప్రధాన కార్యదర్శి యం.డి. ఫయాజ్,మాజీ ఉప సర్పంచ్ కోహీర్ గోపాల కృష్ణ,ఇందిరమ్మ కమిటీ సభ్యుడు సయ్యద్ షబ్బీర్, సునీల్ జాదవ్,వార్డు మెంబర్ యం.డి. నయ్యాం. బ్యాగరి మలేశం. తదితరులు పాల్గొనారు.

## తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్‌కు శుభాకాంక్షలు వెల్లువ -మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి దంపతులకు ఘన సన్మానం



**తాండూరు ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి:-** రియల్ ఎస్టేట్స్ వ్యాపారి శంకర్ యాదవ్, పలువురు ఉపాధ్యాయులుతాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి దంపతులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం తాండూరుకు చెందిన ప్రముఖ రియల్ ఏస్టేట్ వ్యాపారి, సాయిపుత్ర హోమ్స్ అండ్ డెవలపర్స్ అధినేత బావనోళ్ల శంకర్ యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన సన్మానం కార్యక్రమంలో శంకర్ యాదవ్, చంద్రకళ దంపతులు మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ళ నీరజా బాల్‌రెడ్డి దంపతులను భారీ గ జమాల, శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బీసీ సంఘం నాయకుడు కందుకూరి రాజ్ కుమార్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బంటు మల్లప్ప, మనోహర్ యాదవ్, పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం తాండూరు మండల అధ్యక్షుడు జొన్నల వినోద్ కుమార్, ప్రేమ్ రాజ్, చైతన్య కళాశాల నిర్వాహకుడు పెరుమాళ్ల వెంకట్ రెడ్డి పలువురు నేతలు మున్సిపల్ చైర్ పర్సన్ నీరజా, బాల్ రెడ్డి దంపతులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ రంగంలో రాణిస్తూనే ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకున్న నాయకులుగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి వెన్నుదన్నుగా ఉంటూ ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్న నాయకుడు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు అభిమానులు పార్టీ నాయకులు. ఉన్నారు.